## వాల్టా చట్టానికి తూట్లు



4లో




శుక్రవారం 07-11-2025 పేజీలు : 5

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల లో

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### ఇందిరమ్మ ఇండ్ల కార్యదర్శి వి.పి గౌతమ్

- ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టివ్వాలనేదే ప్రభుత్వ లక్ష్యం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2లో



## జల్సాలకు అలవాటు పడ్డ ఇద్దరు వ్యక్తులు ఫేక్ ఫోన్ పే గూగుల్ పే తో

3లో

# పారిశ్రామిక ప్రాంతాన్ని అడ్డగా చేసుకున్నవైనం

- ప్రజా జ్యోతి కెమెరాకు చిక్కటంతో నిందితులకు దేహశుద్ధి చేసిన స్థానికులు
- సిద్దిపేట జిల్లా వాసి సాయిబాబా మేడ్చల్ కు చెందిన స్వామి
- రాత్రి వేళల్లో పోలీసులు గస్తి నిర్వహించకపోవడమే పెట్రోలింగ్ వాహనాలు తిరగకపోవడమే ఇలాంటి దొంగతనాలకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపణ





3లో

## రోడ్ల పైన విద్యార్థులు

# ఆఫీసు రూంలో ఉపాధ్యాయులు

- విద్యార్థుల బాధ్యత ఎరుగని ఉపాధ్యాయులు
- నేరడిగుంట పాఠశాలలో మంచి నీటి కటకట
- మధ్యాహ్న భోజన సమయంలో తాగడానికి నీల్లు లేక.. ప్లేట్లు పట్టుకొని గ్రామంలోని మోటార్ల వద్దకు వెళ్లిన విద్యార్థులు
- విద్యార్థులను రోడ్లపైకి పంపడం పట్ల గ్రామస్తుల ఆగ్రహం
- మోటారు పాడైతే మేమేం చేస్తామంటున్న ఉపాధ్యాయులు

## నవంబర్ 10 నుండి 15 వరకు
# పదో తరగతి అర్ధ వార్షిక పరీక్షలు


* కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు



వెల్దుర్తి, ప్రజా జ్యోతి, నవంబర్ 06 : వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతీ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం మరియు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలో అర్ధ వార్షిక పరీక్షలు సోమవారం 10 నవంబర్ నుండి 15 నవంబర్ శనివారం వరకు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులు అందరూ హాజరై పరీక్షలు రాయాలిని, వార్షిక పరీక్ష ఫీజు 14 నవంబర్ చివరి తేదీ కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.విధార్థులు అందరూ స్కాలర్ షిప్ ఆన్లైన్ లో అప్లై చేసి జీరాక్స్ పేపర్స్ కాలేజీలో అందజేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

## కొండాపూర్ ఎస్సై పై జిల్లా పోలీస్ అధికారులు
# తగు చర్యలు తీసుకోవాలి

* దరఖాస్తు ఇవ్వకుండానే ఫోన్ చేసి పిలిపించుకొని కేసు నమోదు చేస్తున్న ఎస్ఐ.
* సంబంధిత జిల్లా పోలీసు అధికారులు తగు చర్యలు తీసుకోవాలి..




కొండాపూర్, ప్రజా జ్యోతి: మండల పరిధిలోని అలియాబాద్ గ్రామం నుండి తోగర్ పల్లి వెళ్లే రహదారిలో అజాగ్రత్తగా హెల్మెట్ లేకుండా రహదారిపై తోగరుపల్లి వైపు వెళ్తుండగా నడిరోడ్డుపై మధ్యలో వెళ్తున్న వాహనం నెంబర్ ఏపీ 23 ఏ ఎం 5373 వాహనానికి పలుమార్లు హారన్ వినిపించగా పట్టించుకోకుండా బంధువులకు పెళ్లి పత్రికలో ఇద్దామని వెళ్తున్న సందర్భంలో అజాగ్రత్తగా నడిపిస్తున్న వ్యక్తి సడన్ బ్రేక్ వేయడంతో వెనుక ఉన్న బ్రీజా కార్ వెళ్లి అతని మోటార్ సైకిల్ కు తగలడం జరిగింది. మానవత్వంతో ఉన్న కారు ఓనర్ ద్విచక్ర వాహనంపై నుండి పడ్డ ఇద్దరి వ్యక్తులను లేపి మంచినీళ్లు తాగించి అంబులెన్స్ కు కాల్ చేసి అందుబాటులో అంబులెన్స్ లేదు అని సమాచారం ఇవ్వడంతో అదే రహదారిపై వెళ్తున్న అంబులెన్స్ ఆపగా మాకు వేరే కేసు ఉంది అని వెళ్లడం జరిగింది. అయినా కారు డ్రైవర్ అయిన శేఖర్ తన కారులో కూర్చోబెట్టుకొని కారు స్టార్ట్ చేసే సమయంలో అంబులెన్స్ వచ్చి మేము తీసుకెళ్తాం అని చెప్పేసరికి కారులో నుంచి ఆంబులెన్స్ కు షిఫ్ట్ చేయడం జరిగింది. ప్రభుత్వ ఆంబులెన్స్ ప్రైవేటు హాస్పిటల్ కి వెళ్లాల్సింది పోయి వెన్లెస్ హాస్పిటల్ కి తరలించారు. అజాగ్రత్తగా మోటార్ సైకిల్ నడిపిస్తున్న వ్యక్తిని కారు యజమాని పరామర్శించి ప్రైవేట్ హాస్పిటల్లో బిల్లు చెల్లించి మిగతా డబ్బులు ఏమైనా ఉంటే పేదల సమక్షంలో ఒప్పుకొని సమస్య పరిష్కరించుకుందాం అని చెప్తే ఒప్పుకున్నారు. గురువారం ప్రజా జ్యోతి రిపోర్టర్ ప్రభుత్వ ఆస్పత్రి ఆంబులెన్స్ ప్రైవేట్ ఆసుపత్రితో దోస్తాన్ అనే కథనం రాయడంతో గంగారం గ్రామానికి చెందిన భాస్కర్ అనే ఒక వ్యక్తి తన భార్య అంబులెన్స్ జాబు లో నుండి జాబు పోగలదనే ఉద్దేశంతో బుధవారం ఉదయం నుండి గురువారం తన సొంత పత్రిక అయిన ఎలాంటి అనుమతులు లేకుండా ఉన్న పత్రిక నడిపిస్తున్న జంగిలి భాస్కర్ రాజా జ్యోతి రిపోర్టర్ పై అసభ్యకరంగా మానవత్వం లేకుండా మనోభావాలు కించపరిచేలా పత్రికలో ప్రజంచాడు. నాపై తప్పుడు వార్త రాసిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్ళగా దరఖాస్తు ఇవ్వగా నా దగ్గర నుండే అజాగ్రత్తగా సడన్ బ్రేక్ నొక్కిన వారి నెంబర్ నా వద్దనే తీసుకొని వారిని పిలిపించుకొని నాపై కేసు నమోదు చేసిన కొండాపూర్ ఎస్సై పై తగు చర్యలు కొండాపూర్ సిఐ తో పాటు, సంగారెడ్డి జిల్లా, ఎస్పీ డి.ఎస్.పి పూర్తి విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రజా జ్యోతి రిపోర్టర్ కోరుతున్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల లో
# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

* ఇందిరమ్మ ఇండ్ల కార్యదర్శి వి.పి గౌతమ్
* ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టివ్వాలనే ప్రభుత్వ లక్ష్యం
* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 06 : మెదక్ జిల్లా లోని నర్సాపూర్ నియోజకవర్గంలో నీ పెద్ద చింతకుంట , కూల్చారం మండలంలోని రాంపూర్, కౌడిపల్లి మండలంలోని ధర్మసాగర్, మెదక్ మండలంలోని మాచవరం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరు పై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులతో కలెక్టరేట్లోని ప్రజావాణి హాల్లో సమీక్షించారు. ఈ సందర్భంగా హౌసింగ్ కార్యదర్శి వి,పి గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన మార్కౌట్ (హౌస్ సైట్ మార్కింగ్) పనులు వంద శాతం పూర్తి చేయాలని, ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టివ్వాలనే లక్ష్యంతో అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి అర్హత గల కుటుంబం త్వరితగతిన తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఇంకా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టని వారికి వారం రోజులు గడివిచ్చారు. వారం రోజుల తర్వాత కూడా ఇందిరమ్మ నిర్మాణం మొదలు పెట్టని యెడల లబ్ధిదారుల స్థానంలో వేరే లబ్ధిదారులకు కేటాయించే విధంగా చూడాలన్నారు. ఎంపిడిఓ లుతమ తమ మండలాల్లో పర్యవేక్షిస్తూ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి ని ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని ఆన్నారు. ఇంజనీరింగ్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మార్కౌట్ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా, మార్కౌట్ పూర్తి చేసిన గ్రామాల వివరాలు ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని, వంద శాతం లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా ప్రత్యేక మానిటరింగ్ బృందాలు చర్యలు తీసుకోవాలని సూచించారు.


పేదలకు సొంత గృహం కల స్వప్నం సాకారం అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. లబ్దిదారులు ఇళ్ల నిర్మించుకునే సమయంలో ఇబ్బందులు తలెత్తితే నిర్మాణానికి అవసరమైన నిధులను మహిళా సంఘాల (స్వయం సహాయక సంఘాలు) ద్వారా లోన్ రూపంలో లబ్ధిదారులకు అందించాలని, లబ్ధిదారులు ఇళ్లు సమయానికి పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని, మహిళా సంఘాల ద్వారా ఆర్థిక సాయం అందించడం వల్ల గ్రామీణ మహిళల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందన్నారు. జీపీ, వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులలో పురోగతిని తీసుకురావాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో లక్ష్యాలు అధిగమించాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరా అత్యంత వేగంగా లబ్ధిదారుల అకౌంట్లో జమ అవుతుందని చెప్పారు.సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. లబ్దిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ పిడి మాణిక్యం, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ డి ఈ లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# రోడ్ల పైన విద్యార్థులు..
# ఆఫీసు రూంలో ఉపాధ్యాయులు

* విద్యార్థుల బాధ్యత ఎరుగని ఉపాధ్యాయులు
* నేరడిగుంట పాఠశాలలో మంచి నీటి కటకట
* మధ్యాహ్న భోజన సమయంలో తాగడానికి నీల్లు లేక..
* ప్లేట్లు పట్టుకొని గ్రామంలోని మోటార్ల వద్దకు వెల్లిన విద్యార్థులు
* విద్యార్థులను రోడ్లపైకి పంపడం పట్ల గ్రామస్తుల ఆగ్రహం
* మోటారు పాడైతే మేమేం చేస్తామంటున్న ఉపాధ్యాయులు





అందోలు, నవంబర్06 (ప్రజాజ్యోతి): ఆ పాఠశాలలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకు బాధ్యతయే కానరాదు! విద్యార్థులకు కనీస క్రమశిక్షణ నేర్పించాల్సిన ఉపాధ్యాయులు పాఠశాల సమయంలో విద్యార్థులను ఏకంగా రోడ్లపైకి పంపుతారు. విద్యార్థులకు పాఠశాలలో తీవ్రమైన తాగునీటి సమస్య ఉంటే తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తారు. ఇదంతా జరుగుతుంది మరి ఎక్కడో కాదండోయ్ అందోలు మండలం నేరడి గుంట గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే.. పాఠశాలలో సరైన నీటి వసతి లేక, ఉన్న అరకొర సదుపాయాలు అందరికీ సరిపోక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాల విద్యార్థులకు సరిపడా నీళ్లు లేక ప్లేట్లు కడిగేందుకు గ్రామంలోని బోర్ల వద్దకు వెళ్లారు. పిల్లలు పాఠశాల సమయంలో బయటికి రావడాన్ని గమనించిన పలువురు గ్రామస్తులు ఎందుకు పాఠశాల వదిలి బయటికి వస్తున్నారని అని విద్యార్థులను అడగగా.. స్కూల్లో నీళ్లు లేవు. మా ఇళ్లకు వెళ్లి నీళ్లు తాగి వస్తాం అంటూ విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ఇదే విషయమై ఉపాధ్యాయులను కూడా గ్రామస్తులు ప్రశ్నించగా పాఠశాలలో ఉన్న బోరు పాడవడంతో విద్యార్థులు నీళ్ల కోసం బయటికి వెళ్లిఉండవచ్చు అదేమీ తప్పు కాదు అన్నట్లు పొంతన లేని సమాధానాలు ఇవ్వడం పట్ల గ్రామస్తులు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్లేట్లు చేతుల్లో పట్టుకుని విద్యార్థులు గ్రామంలోని రోడ్లపై మంచినీటి కోసం తిరుగుతున్న సమయంలో ఉపాధ్యాయులు ఆఫీస్ రూమ్ లో భోజనం చేస్తూ విద్యార్థుల బాధ్యత తమరిది కాదేమో అని అన్నట్లు వారి పని వారు కానిచ్చేస్తున్నారు. పాఠశాల విద్యార్థుల బాధ్యత తమది కాదన్నట్లుగా ఉపాధ్యాయులు వ్యవహరించడం విడ్డూరం కాక మరేమిటి? ఓ విద్యార్థి ఇంటి నుండి పాఠశాలకు వస్తే తిరిగి ఇంటికి వెళ్లే వరకు బాధ్యత ఎవరిది? ఉపాధ్యాయులది కాదా? అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తి క్రమశిక్షణకు మారుపేరు. విద్యాబుద్ధులతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పించాల్సిన ఉపాధ్యాయులు తమకేమీ పట్టనట్లు, విద్యార్థుల బాధ్యత తమరిది కాదన్నట్లు వ్యవహరించడం పట్ల ఉపాధ్యాయుల తీరు పట్ల గ్రామంలో విమర్శలు గుప్పుమంటున్నాయి. చేసేది బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగం సమాజాన్ని తీర్చిదిదెందుకు ఆహరహం తపించే ఆదర్శవంతమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థుల విషయంలో అలసత్వం ఎందుకని, ఉపాధ్యాయుల పిల్లలు చదివే పాఠశాలల్లో ఇలానే రోడ్లపైకి పిల్లలను వదిలేస్తారా? ఒకవేళ మీ మీ పిల్లలు రోడ్లపైకి వస్తే ఊరుకుంటారా? రోడ్లపైన ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. సమస్య త్వరితగతిన పరిష్కరించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

*** నేరడి గుంట గ్రామ కార్యదర్శి నరసింహ స్వామి వివరణ:**

పాఠశాలలో నీటి ఇబ్బంది ఉన్నట్లు ఉపాధ్యాయులు కానీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కానీ తమ దృష్టికి తీసుకురాలేదని గ్రామానికి చెందిన కార్యదర్శి నరసింహ స్వామి తెలిపారు. గ్రామస్తుల ద్వారానే పాఠశాలలో ఏర్పడిన నీటి సమస్య గురించి తెలిసిందని, రేపు మధ్యాహ్న భోజనం సమయానికి మంచినీటి ట్యాంకర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు.



## జల్సాలకు అలవాటు పడ్డ ఇద్దరు వ్యక్తులు ఫేక్ ఫోన్ పే గూగుల్ పే తో
## పారిశ్రామిక ప్రాంతాన్ని అడ్డగా చేసుకున్న వైనం

* ప్రజా జ్యోతి కెమెరా చిక్కటంతో నిందితులకు దేహశుద్ధి చేసిన స్థానికులు
* సిద్దిపేట జిల్లా వాసి సాయిబాబా మేడ్చల్ కు చెందిన స్వామి
* రాత్రి వేళల్లో పోలీసులు గస్తి నిర్వహించకపోవడమే పెట్రోలింగ్ వాహనాలు తిరగకపోవడమే ఇలాంటి దొంగతనాలకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు

మనోహరాబాద్, నవంబర్ 06 (ప్రజా జ్యోతి ) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో పారిశ్రామిక ప్రాంతంలో టార్గెట్ చేసిన బెల్ట్ షాపులపై జల్సాల కలవాటు పడి ఫోన్ పే దొంగ వ్యాప్ తో కాలకల్, ముప్పిరెడ్డిపల్లి, ప్రధాన కూడలి పారిశ్రామిక ప్రాంతంలో పలువురు వ్యాపారస్తులని మోసం చేస్తున్నారు. బంద తిమ్మాపూర్ కు చెందిన సాయిబాబు (25) మేడ్చల్ కు చెందిన స్వామి(39) వీరు కొంతకాలంగా పారిశ్రామిక ప్రాంతాన్ని టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ విషయమై పలు వ్యాపారస్తులు ప్రజా జ్యోతి ప్రతినిధితో తెలపగా స్టింగ్ ఆపరేషన్ లో సాయిబాబు స్వామి బుధవారం తెల్లవారుజామున వారిని పట్టుకుని స్థానికంగా ఉన్న వ్యాపారస్తులు దేహశుద్ధి నిర్వహించారు. వీరిని 100, డయల్ నెంబర్ కు ఫోన్ చేసి పోలీసులకు అప్పగించడం స్థానికంగా ఉన్న ఎస్సై పట్టి పర్వాలేనట్లు పనిచేశాడని వ్యాపారవేతలు. పారిశ్రామిక ప్రాంతం కావడంతో మాకు రక్షణ లేదని పలుమార్లు పోలీసులకు పట్టించుకోని నాధుడే కరవాడని రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాల్సిన పోలీసులే ఆదమర్చి నిబ్బర పోతున్నారని స్థానిక వ్యాపారవేత్తలు ఆరోపిస్తున్నారు. జిల్లా ఎస్పీకి లాండ్ ఆర్డర్ పై చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎస్సై ఏం చేస్తున్నాడో ఒకసారి గమనించి రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించి మమ్మల్ని కాపాడాలని ప్రభుత్వాన్ని మొరపెట్టుకుంటున్నారు. మరొక్కసారి మాకు అన్యాయం జరుగుతే రాష్ట్ర డిజిపి కి ఫిర్యాదు చేస్తామని స్థానిక వ్యాపారవేతల యూనియన్ సంఘం ప్రజాజ్యోతి తెలిపారు.



## కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డబ్బులు ఇస్తేనే వైద్యం

కొండాపూర్ మండల కేంద్రంలో గల ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఉదయం 10 గంటల సమయంలో ఇద్దరు అన్నదమ్ములు ఓ గొడవలో కొట్టుకొని తలకు బలమైన గాయం తగలడంతో పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వచ్చారు. పోలీస్ అధికారులు చికిత్స నిమిత్తం ఫిర్యాదు తీసుకుంటా ప్రస్తుతం



దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకొని రమ్మనగా గొడవకు పాల్పడ్డ ఓ వ్యక్తి ప్రభుత్వ ఆస్పటల్కు వెళ్లి తలకు బలమైన గాయాలు తగలడంతో తల మొత్తం రక్త గాయాలతో నిండిపోయాయి. చికిత్స కొరకు పోలీస్ సిబ్బంది ఆస్పత్రికి పంపించగా 200 రూపాయలు ఇస్తేనే చికిత్స చేస్తాం లేకుంటే చికిత్స చేయడం అని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రశ్నించారు. గాయమైన బాయ్ తోడు వెంటనే పోలీస్ అధికారికి ఫోన్ చేయగా వెంటనే అతనికి మెరుగైన వైద్యం చేయాలని చెప్పగా అప్పటికి తూతు మంత్రంగా చికిత్స చేసి తలకు పట్టి కట్టి పోలీస్ స్టేషన్కు తరలించారని బాధితుడు తెలిపారు. డబ్బులు ఇస్తేనే ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న వారిపై సంబంధిత జిల్లా వైద్య అధికారి తగు చర్యలు వెంటనే తీసుకొని నిర్లక్ష్యం వైన్చిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.



# వాల్టా చట్టానికి తూట్లు

* విచ్చలవిడిగా కలప నరికివేత

శివ్వంపేట, ప్రజాజ్యోతి, నవంబర్ 06: ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ,వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ,కొందరు వ్యక్తులు వారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా మారి, వారి యొక్క అక్రమ కలప రవాణా వ్యాపారాన్ని యాదేచ్చగా కొనసాగిస్తున్నారు.శివ్వంపేట మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో అడవిని అనుకొని ఉన్న భూములలో కొందరు వ్యక్తులు జట్టుగా ఏర్పడి కోత యంత్రాలతో పెద్దపెద్ద వృక్షాలను కోస్తూ,వృక్ష సంపాదను నేల బారుస్తున్నారు. ఇలా పొద్దంతా కోతకు గురైన వృక్షాలను దుంగలుగా మార్చి డీసీఎంలలో లోడ్ చేసి,రాత్రి సమయంలో గుట్టు చప్పుడు కాకుండా హైదరాబాద్ నగరానికి అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈ విషయాన్ని తూప్రాన్ ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యం అనీ, అధికారులు ఇటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి, కోతకు గురవుతున్న భారీ వృక్షాలను నేలకు ఒరగా కుండా కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనాన్ని పెంపొందించాలని ప్రతి ఏటా బడ్జెట్లో వేలాది కోట్లను కేటాయిస్తుంది.కానీ పచ్చని చెట్ల ప్రగతికి మెట్లు అనే నినాదం ఒక సామెత లాగా మారిపోయిందని, పచ్చని చెట్లకు కాపలాగా ఉంటామని ఉద్యోగాల పేరుతో విధులు నిర్వహిస్తున్న కొంతమంది కాసులకు కక్కుర్తి పడి కలప అక్రమ వ్యాపారులకు కొమ్ముకొస్తున్నారన్నా పలువురు బహిరంగానూ విమర్శలు చేస్తున్నారు.



## జాతీయ సాహస శిక్షణ శిబిరానికి ఎంపికైన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని


సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 06 (ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హిమాచల్ ప్రదేశ్‌లోని మనాలిలో జరిగే జాతీయ సాహస శిక్షణ శిబిరానికి తారా ప్రభుత్వ కళాశాలకు చెందిన శేరి శ్రీవిద్య ఎంపికైంది. ఈ శిక్షణ శిబిరం మనాలిలో నవంబర్ 9 నుంచి 19వ తేదీ వరకు జరుగుతుంది. తమ కళాశాలకు చెందిన విద్యార్థినిని ఎంపిక చేసినందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ఛైర్మన్, వీసీ ప్రొఫెసర్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్‌కు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో ట్రెక్కింగ్, రాక్ క్లైంబింగ్, రివర్ క్రాసింగ్, రాప్లింగ్ వంటి అనేక అంశాల్లో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నారు.

### అనుమతులు లేకుండా వార్తలు ప్రచురిస్తున్న పత్రికలపై

# డిపిఆర్ఓ తగు చర్యలు తీసుకోవాలి..

* నవతెలంగాణ, మెతుకు సీమా, సత్యమేవ జయతే, సమస్త ప్రక్షాళన అనే పత్రిక పేరుతో వ్యాపారం..




కొండాపూర్, ప్రజా జ్యోతి : మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన జంగిలి భాస్కర్ విలేఖరి అనే పదం వాడుకొని పత్రికలు మెతుకు సీమా, సత్యమేవ జయతే, సమస్త ప్రక్షాళన,అనే పత్రికల్లో అధికారులకు,రైతులకు, రాజకీయ నేతలకు ఎలాంటి వార్తలు రాయకుండా రిపోర్టర్ అనే ఆయుధం వాడుకొని తోటి రిపోర్టర్లను కించపరుస్తూ వార్తలు రాస్తున్నాడు. అలియాబాద్ నుండి తొగరుపల్లి వైపు రెండు రోజుల క్రితం ఓ యాక్సిడెంట్ అవ్వగా ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రభుత్వ అంబులెన్స్ ప్రైవేటు ఆసుపత్రికి సంబంధమా? అనే కథనం రాయగా నకిలీ విలేకర్a గా బాధ్యతలు స్వీకరించి విలేకరుగా వివిధ వ్యక్తులను బెదిరిస్తూ ఫినో బ్యాంక్ పేరు పై కొండాపూర్ మండల కేంద్రంలో ఆధార్ తప్పులు సరిచేస్తామనే ఉద్దేశంతో నూటికి 100% కమిషన్లు తీసుకొని బాధితులను ఇబ్బంది పెడుతున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ అంబులెన్స్ ప్రైవేటు ఆసుపత్రికి ఎలా వెళ్తుంది అనే కథనం ప్రజా జ్యోతి పత్రిక లో లో రావడం పై అతని భార్య జాబు కోల్పోతుందనే ఉద్దేశంతో నవంబర్ 5వ కొండాపూర్ ప్రెస్ క్లబ్, తో పాటు సంగారెడ్డి సమాచారం 24×7 గ్రూపుల్లో నకిలీ విలేకరి అయిన గంగారం గ్రామానికి చెందిన భాస్కర్ తను ఇష్టాను రీతిగా గుండాల టార్చర్ బ్లాక్మెయిలర్ అనే విధంగా పోస్టులు చేసి నిన్న 6వ తేదీన నకిలీ విలేకర్ అతను హాస్పిటల్ కి ఫోనే చేయలేదు ఆసుపత్రిలో డబ్బులు కట్టలేదు అతను ఒక గుండ బెదిరిస్తు అనే కథనం తన నకిలీ పత్రికల్లో ప్రచురించి వివిధ గ్రూపుల్లో ఫార్వర్డ్ చేయడం జరిగింది. ఈ సంఘటనపై జిల్లా డిపిఆర్ఓ స్పందించి నకిలీ వార్త పేపర్ లపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజా జ్యోతి రిపోర్టర్ తో పాటు స్థానికును ఈ కోరుతున్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన


: ఎస్సై మహేష్




సిర్గాపూర్ నవంబర్ 06 (ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్సై మహేష్ విద్యార్థులకు సైబర్ నేరాలు టెలిఫోన్, సెల్ ఫోన్ వినియోగం గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతి నిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌర సరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేని పోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థిని విద్యార్థులు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై మహేష్ అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేయ్యాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసులకు, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని ఎస్సై మహేష్ కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దు కొనాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని మహిళలపై చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగారం శ్రీనివాస్, పోలీస్ బృందం హెడ్ కానిస్టేబుల్ మచ్చేందర్, పీసీ విష్ణువర్ధన్ రెడ్డి, సరిత, ఉపాధ్యాయబృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గంటల పూలు... సీతాకోక చిలుకలు!





**చూడ్డానికి గంటల్లా... లాంతర్లలా కనిపించే ఫ్లవరింగ్ మేపల్ పూల మొక్క... పెంచుకునే ప్రదేశానికి కళ తెచ్చిపెడుతుంది. మరి దీన్ని మన ఇంటి ముందు నాటుకుంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో తెలుసా?**




ఫ్లవరింగ్ మేపల్ మొక్క శాస్త్రీయ నామం అబుటిలాన్ పిక్టమ్. ఇది మాల్వేసి (మాలో) కుటుంబానికి చెందినది. భారతదేశంతో సహా ఉష్ణమండల, ఉప ఉష్ణమండల ప్రాంతాలలో అలంకార మొక్కగా ప్రాచుర్యంలో ఉంది. దీన్నే ఇండియన్ మాలో, చైనీస్ లాంతర్ అనే పేర్లతోనూ పిలుస్తారు. 24 సెం.మీ.ల పొడవు, ఐదు రేకలతో పొడవైన కాండాలపై వేలాడుతూ కనిపిస్తాయి. ఇవి దక్షిణ భారతదేశంలో ఏడాది పొడవునా వికసిస్తాయి. పసుపు, ఎరుపు, కాషాయం, తెలుపు... వంటి రంగుల్లో కనువిందు చేస్తాయి. పైన ముదురు ఎరుపు గీతలు పెయింట్ లుక్‌ని తెస్తాయి.

**సంరక్షణ ఇలా...**

గుబురుగా పెరిగే ఈ పూల మొక్క చక్కగా ఎదగాలంటే రోజూ 68గంటల సూర్యరశ్మి అవసరం. అది నాటుకునే ప్రదేశంలో గాలి బాగా వీచేలా చూసుకోవాలి. పొడిగా ఉండే సారవంతమైన నేలల్లో నాటుకోవాలి. ఆ మట్టిలో కాస్త ఇసుక, కంపోస్ట్ కలిపితే ఆరోగ్యంగా ఎదుగుతుంది. కొత్త కొమ్మలను గిల్లితే... పూలు ఎక్కువగా వస్తాయి. ఎండిపోయిన, చనిపోయిన కొమ్మల్ని ఎప్పటికప్పుడు తొలగించండి. మొక్క ఎదిగేటప్పుడు తప్పనిసరిగా 20:20:20 నిష్పత్తిలో ఎన్‌పీకే సమగ్ర ఎరువుని అందిస్తే పూలు నిండుగా పూస్తాయి.

**వ్యాధుల్ని అరికట్టాలంటే...**

తేమ ఎక్కువైతే ఈ మొక్కకు వేరు తెగులు వస్తుంది. అందుకే, చుట్టూ ఉన్న మట్టి పొడిగా అయ్యాకే నీళ్లు పోయాలి. తెల్లదోమ, ఆకుతొలుచు పురుగులు దీనికి పడతాయి. వాటి నివారణకు బేకింగ్ సోడా, సబ్బుద్రావణాన్ని ఉపయోగించండి. ఈ మొక్కకు ఔషధ గుణాలు ఎక్కువని... ప్రపంచ వ్యాప్తంగా ప్రాచీన వైద్య విధానాల్లో వాడుతుంటారు. పూలనూ తింటారు. సలాడ్లలో ఉపయోగిస్తారు. తేనె సమృద్ధిగా ఉండే ఈ పూలు హమ్మింగ్ బర్డ్‌లు, తేనెటీగలు, సీతాకోక చిలుకల్ని ఆకర్షిస్తాయి. తోట వైవిధ్యాన్ని మెరుగుపరుస్తాయి.



# పడకపోతే.. కలపకూడదట!

**మన నిత్య జీవితంలో పెరుగును చాలా వంటకాల్లో భాగం చేస్తుంటాం. అయితే కొన్ని పదార్థాలతో పెరుగును కలిపి తీసుకోవడం వల్ల కొంతమందికి పడకపోవచ్చని, అలాంటి సందర్భాలలో అలాంటి వాటికి దూరంగా ఉండడమే మంచిదంటున్నారు నిపుణులు.**

* చేపలు, పెరుగు.. ఈ రెండూ కలిపి తీసుకోకూడదన్న విషయం చాలామందికి తెలిసిందే! ఎందుకంటే ఈ రెండింటిలోనూ ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. తద్వారా అజీర్తి సమస్య తలెత్తుతుంది. అంతేకాదు.. ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఇతర మాంసాహారంతోనూ దీన్ని కలపకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు.
* మినపప్పుతో చేసిన పదార్థాలను పెరుగుతో కలిపి తీసుకుంటే కొంతమందిలో విరేచనాలు, కడుపుబ్బరం.. వంటి సమస్యలొస్తాయట!
* నూనె పదార్థాలు, పెరుగు కలిపి తీసుకోవడం వల్ల కొంతమందిలో జీర్ణ ప్రక్రియ నెమ్మదిస్తుందని చెబుతున్నారు నిపుణులు. అలాగే ఈ కాంబినేషన్ కొందరిలో బద్ధకం, మగత వంటి వాటికి కారణమవుతుందట.
* పెరుగుతో తయారుచేసే రైతాలో ఉల్లిపాయలు వేయడం చాలామందికి అలవాటే! అయితే ఈ కాంబినేషన్ కూడా కొందరికి పడకపోవచ్చంటున్నారు నిపుణులు. ఈ రెండూ కలవడం వల్ల కొంతమందిలో జీర్ణ సమస్యలు, చర్మ అలర్జీలు వంటివి వచ్చే అవకాశాలున్నాయట!
* కాబట్టి ఆయా పదార్థాలను పెరుగుతో కలిపి తీసుకున్నప్పుడు ఏదైనా అసౌకర్యం అనిపిస్తే.. అలాంటి వాటికి దూరంగా ఉండడమే మంచిదన్నది నిపుణుల సలహా.



# అబ్రకదబ్ర... అందాల బొమ్మ ప్రత్యక్షం!

ఇంట్లో అలంకరణ కోసం రకరకాల షోకేస్ బొమ్మల్ని తెచ్చుకుంటాం. కానీ కొన్నాళ్లకు వాటిని మార్చి కొత్తవి పెడుతుంటాం. అలా కాకుండా ఒకే డెకరేషన్ ఐటమ్- కోరుకున్న బొమ్మలా మారిపోతే భలే ఉంటుంది కదా. ఆ ముచ్చట తీరాలంటే త్రీడీ హోలోగ్రాఫిక్ ఫ్యాన్ పేరుతో వస్తున్న ఈ డెకరేషన్ ఐటమ్‌ని కొనండి. సన్నటి స్టాండుతో ఉండే ఈ పరికరం స్విచ్ ఆన్ చేయగానే అక్కడ అందమైన బొమ్మ ప్రత్యక్షం అవుతుంది. మాయ చేసినట్టుగా గాల్లో వెలుగులీనే ఆ చిత్రాన్ని చూసినవారెవరైనా ఒక్క క్షణం ఆశ్చర్యంతో కళ్లింతలు చేస్తారంటే నమ్మండి. అక్కడ ఏమీ లేకపోయినా కలర్‌ఫుల్ త్రీడీ దృశ్యాన్ని చూపించడమే ఈ పరికరం గొప్పతనం. ఎల్ఈడీ లైట్లతో ఉండే దీంట్లోని సన్నటి రెక్కలు చాలా వేగంగా గిరగిరా తిరగడం వల్లే త్రీడీ బొమ్మ మన ముందు కనిపిస్తుంది. లైట్లూ, ఫ్యాన్ వేగమే ఆ ఇల్యుజన్‌కి కారణం. ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా దీన్ని ఆపరేట్ చేస్తూ నచ్చిన బొమ్మనూ, వీడియోనూ అందులో చూపించొచ్చు. అలంకరణలతో అతిథుల్ని అవాక్కయ్యేలా చేయాలనుకునేవాళ్లు ఈ హోలోగ్రామ్ ఫ్యాన్‌ని కొనుక్కోవచ్చు. దీంట్లో బొమ్మను బట్టి రకరకాల సైజులవీ అందుబాటులో ఉన్నాయి. చాలా సంస్థలు వినియోగదారుల్ని ఆకట్టుకోవడానికి వీటిని డిస్‌ప్లే వేదికల్లా ఉపయోగిస్తున్నాయి. అంతేకాదు, కొంతమంది పెళ్లి వేడుకల్లో వధూవరుల వీడియోల్నీ ఈ సరికొత్త సాంకేతికత ద్వారా ప్రదర్శిస్తున్నారు.